ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 12-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని 290 జిల్లాలు సహా రాష్ట్రంలోని 5 జిల్లాల్లో ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతోంది.

2. ‘తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు’ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆన్ లైన్ లో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టింది.

3. దేశంలోనే తొలిసారిగా టూరిస్టు పోలీసుల విధానం రేపటి నుంచి మన రాష్ట్రంలో అమలులోకి వస్తుంది.

4. ఈరోజు ఖమ్మం సహా ఏడు జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

పల్స్ పోలియో

ఈరోజు దేశవ్యాప్తంగా 290 జిల్లాల్లో పోలియో చుక్కలు వేస్తున్నారు. వీటిలోమన రాష్ట్రంలోని 5 జిల్లాలు  ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో పోలియో వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్ ఈరోజు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలో సైతం పోలియో చుక్కలు వేస్తున్నారు. ఈరోజు ఎంపిక చేసిన కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తారు. రేపటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు సిబ్బంది ఈ జిల్లాల్లో ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

డెస్క్

సంగారెడ్డి పల్స్ పోలియో

సంగారెడ్డి లోని ప్రభుత్వ   మాతా శిశు ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య   , టీజీఐఐసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పీటీసీ సంగారెడ్డి

హన్మకొండ పల్స్ పోలియో

హన్మకొండ జిల్లాతో పాటు.. వరంగల్ అర్బన్ ప్రాంతంలో పల్స్ పోలియో .వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆకాశవాణి తో మాట్లాడుతూ..

సౌండ్ బైట్: డాక్టర్ అప్పయ్య( జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

పీటీసీ వరంగల్

తెలంగాణ రైజిగ్

'తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు 'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ రైజింగ్- 2047 పేరుతో ప్రభుత్వం ప్రజల నుంచి ఆన్ లైన్ లో అభిప్రాయ సేకరణ చేపట్టింది. ఎనిమిది ప్రశ్నలతో తెలుగు , ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో ప్రశ్నావళిని రూపొందించింది. వాటికి సమాధానాలు ఎంచుకునేందుకు ఆప్షన్లను ఇచ్చింది. www.telangana.gov.in, వెబ్‌సైట్ ద్వారా ఈ ఆన్‌లైన్ సర్వేలో పాల్గొనాల్సి ఉంటుంది. సర్వేలో పాల్గొన్న వారికి ప్రభుత్వం తరఫున పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను కూడా ఆన్‌లైన్ ద్వారా జారీ చేస్తున్నారు.

డెస్క్

ధర్మపురి చాగంటి

రాష్ట్ర ప్రభుత్వం ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తోందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈరోజు సాయంత్రం ధర్మపురి ఆలయంలో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రవచనం చేయనున్నారు.

సౌండ్ బైట్ - చాగంటి కోటేశ్వరరావు

పీటీసీ జగిత్యాల జిల్లా

గచ్చిబౌలి క్యాన్సర్ రన్

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో గ్రేస్ కాన్సర్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ రన్ లో విజేతలకు మంత్రులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను మన జీవితం నుంచి దూరం చేసినప్పుడే క్యాన్సర్ ను నివారించవచ్చన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ పై అవగాహన కల్పించాలన్నారు.

పీఎన్

టూరిజం పోలీస్

రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాల్లో రేపటినుంచి టూరిస్టు పోలీసులు విధుల్లో చేరనున్నారు. దేశంలోనే తొలిసారిగా ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. పర్యాటకుల భద్రతకు కృషి వేయడం, చారిత్రక ప్రదేశాల భద్రత లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన 80 మంది టూరిస్టు పోలీసులకు ఇప్పటికే మాదాపూర్‌లోని నిథమ్ ఇనిస్టిట్యూట్‌లో మూడు రోజులపాటు 'ఓరియంటేషన్ సెన్సిటైజేషన్' శిక్షణ ఇచ్చారు. అలాగే నిన్న , మొన్న యాదగిరి గుట్ట , భువనగిరి కోట , గోల్కొండ కోట , కుతుబ్ షాహీ సమాధులు , లుంబినీ పార్క్ వంటి ప్రాంతాల్లో క్షేత్ర పర్యటనలు నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు , చారిత్రక ప్రదేశాల్లో వీరు విధులు నిర్వర్తిస్తారు.

డెస్క్

సిరిసిల్ల గరీబ్ కల్యాణ్

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు     ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయని,  రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన లబ్ధిదారు మామిండ్ల లక్ష్మి రాజం చెప్పారు.  ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

సౌండ్ బైట్ - మామిండ్ల లక్ష్మి రాజం , ప్రధానమంత్రి  గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం లబ్ధిదారు, రాజన్న సిరిసిల్ల జిల్లా,

పీటీసీ సిరిసిల్ల

జూబ్లీహిల్స్ సూపర్ వైజర్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల కోసం ఐఆర్ఎస్ అధికారి సంజీవ్ కుమార్ లాల్ ను ఎన్నికల వ్యయ పర్యవేక్షకుడిగా ఈసీ నియమించింది. ఉపఎన్నికల్లో పారదర్శకతను కాపాడడం,  డబ్బు ప్రలోభాల ప్రభావాన్ని అరికట్టడం ఈ నియామకం ముఖ్య ఉద్దేశం. ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణలో భాగంగా అన్ని కార్యకలాపాలను ఆయన సమీక్షించనున్నారు. కాగా, ఈ ఉపఎన్నిక కోసం రేపు నోటిఫికేషన్ విడుదల అవుతుంది.

పీటీసీ హైదరాబాద్

వేములవాడ బండి

ఆలయ అభివృద్ధి పేరుతో వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని భక్తులకు దూరం చేయవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. నిన్న వేములవాడలోని బీజేపీ కార్యకర్తలతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు. భీమేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకోవడమంటే భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లు అవుతుందని అన్నారు. అభివృద్ధి జరిగిన, అన్ని దేవాలయాల మాదిరిగా.. బాలాలయం నిర్మించి రాజన్న దర్శనభాగ్యం కల్పించాలని కేంద్రమంత్రి సూచించారు.

సౌండ్ బైట్ - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్,

పీటీసీ సిరిసిల్ల

వాటర్ బంద్

హైదరాబాద్ నగరానికి తాగునీటిని సరఫరా చేసే కృష్ణా ప్రాజెక్ట్ ఫేజ్-3లోని కోదండాపూర్ నుంచి గొడకొండ్ల పైప్లైన్లో భారీ లీకేజీ ఏర్పడిందని అధికారులు చెప్పారు. రేపు ఉదయం 6 గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ వాల్వ్ వరిపేర్లు జరుగుతాయని , దీని వల్ల నగరంలోని పలు ప్రాంతాలకు రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని అధికారులు వెల్లడించారు.

డెస్క్

పెదర్

ఈరోజు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఆయా జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీచేసింది. అలాగే , మన రాష్ట్రంతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో వచ్చే 4 రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం తెలిపింది.

PN

ఆసిఫాబాద్ పరిశీలకులు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకం పారదర్శకంగా జరుగుతుందని ఏఐసిసి పరిశీలకులు అనిల్ కుమార్ అన్నారు. "సంఘటన్ శ్రీజన్ అభియాన్" లో భాగంగా ఆసిఫాబాద్ లో నిన్న జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం క్షేత్రస్థాయి నుండి అభిప్రాయాల సేకరణ జరుగుతుందన్నారు.

పీటీసీ ఆసిఫాబాద్

సింగరేణి బిర్లా

నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలోని మేడిపల్లి ఓపెన్‌కాస్టు తవ్వకాల్లో దొరికిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు , డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను సింగరేణి సంస్థ బిర్లా సైన్స్ సెంటర్‌కు అందజేసింది. ఈ మేరకు మ్యూజియంలో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్‌ను నిన్న సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, బిర్లా పురావస్తు , ఖగోళ, వైజ్ఞానిక సంస్థ చైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు.

పీఎన్